**GOVERNMENT DEGREE COLLEGE, BELLAMPALLY**

**DISTRICT: MANCHERIAL**

**TELANGANA STATE 504251**

**(AFFILIATED TO KAKATIYA UNIVERSITY)**

2020-21

# GIGNASA STUDENT STUDY PROJECT

## DEPARTMENT OF PUBLIC ADMINISTRATION

Scanned by CamScanner

# GOVERNMENT DEGREE COLLEGE, BELLAMPALLY

## DISTRICT MANCHERIAL .TELANGANA

**JIGNASA STUDENTS PROJECT**

**Departmentment of public Administration**

**Topic:** The Role of society for elimination of rural poverty (SERP) in Poverty Eradication

Name of the students:

| | | |
|---|---|---|
| 1. B.Hareesh | B.A. (Heom) | III year |
| 2. S.Roja | B.A. (Heom) | III year |
| 3. SK.Thaher | B.A. (Hpp) | I year |
| 4 .M.Diwaker | B.A. (Hpp) | I year |
| 5. A, Rajashaker | B.A. (Hpp) | I year |

Supervisor

G.Mohan,

Lecturer in Public Administration

PRINCIPAL

PRINCIPAL
Govt. Degree College
Bellampalli-504 251.
Dist. Mancherial (T.S.)

Scanned by CamScanner

## పేదరిక నిర్మూలనలో గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ(సెర్ప్)

**పరిచయం:**

గ్రామీణ మహిళల పేదరికాన్ని నివారించడానికి గాను దేశ వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. వాటితో పాటు అనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదరికాన్ని నివారించడానికి గాను ప్రపంచ బ్యాంకు సహకారంతో గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీని 2000 సం॥రంలో గ్రామీణ ప్రాంత మహిళలను స్వయం సహాయక బృందాలుగా సమీకరించడం ప్రారంభించింది. ఇలా ఏర్పడిన కమ్యూనిటీ ఆధారిత సంఘాల నేట్‌వర్క్(సి.బి.వో) ఆర్థిక సమ్మిళ తత్వాన్ని ప్రోత్సహించడానికి దోహద పడింది. తద్వార భూమి, ఆధార జీవనోపాధి, నైపుణ్య శిక్షణ, జీవనోపాధికి సహకారం ప్రభుత్వ కార్యక్రమాలను అందుబాటులోకి తేవడం మొదలగు వాటికి విస్తరించడం జరిగింది. రాష్ట్రంలోని సుమారు 90 శాతం పేద కుటుంబాలు ఈ కమ్యూనిటీ సంస్థలలో సభ్యులుగా ఉన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 4,16,811 స్వయం సహాయక బృందాలుగా ఏర్పడ్డారు. స్వయం సహాయక సంఘాలు గ్రామ స్థాయిలో అన్ని కలిసి గ్రామ సంఘముగా, గ్రామ సంఘాలు అన్ని కలిపి మండల స్థాయిలో మండల మహిళ సమఖ్యలుగా ఏర్పడినాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 17,811 గ్రామ సంఘాలు, 438 మండల మహిళ సమాఖ్యలు మండల సమాఖ్యలన్ని కలిపి జిల్లా స్థాయిలో 33 జిల్లా సమాఖ్యలుగా ఏర్పడ్డాయి.

**సెర్ప్ లక్ష్యాలు, ఆశయాలు:**

1) గ్రామ స్థాయిలో స్వావలంబన పునాదిగా గల పేద ప్రజల సంస్థలను ఏర్పాటు చేయడం.

జన సమీకరణ(ఆర్గనైసింగ్)

2) గ్రామ సభ, గ్రామ పంచాయితీ మొదలైన ప్రజా స్వామ్య సంస్థల పని తీరు మెరుగు పరచడానికి అవసరమైన శిక్షణ ఇవ్వడం.

జన చైతన్యం(కెపాసిటి బిల్డింగ్)

3) ప్రజలను ప్రభుత్వ సంస్థలను ఒక్క దగ్గరికి చేర్చి అవగాహన పెంచడం ద్వారా అనువైన వాతావరణాన్ని కల్పించి ప్రభుత్వ సేవలు ప్రజలకు అందుబాటులోకి తేవడం.

లింకేజెస్

4) ప్రజలు తమంతట తాము రచించుకున్న సూక్ష్మ ప్రణాళికలకు అవసరమైన పెట్టుబడిని వారికి అందుబాటులోకి రావడానికి సహకరించడం.

పెట్టుబడి(క్యాపిటల్ సపోర్ట్)

5) బాలికల విద్యను ప్రోత్సహించడం

6) బాల కార్మిక వ్యవస్థను రూపు మాపడానికి కృషి చేయడం.

Scanned by CamScanner

## పేదరికానికి కారణాలు:

1) సహజ వనరులను సరైనా విధంగా వినియోగించుకోపోవడం.

2) జనాభా వృద్ధి రేటు పెరగడం.

3) నిరుద్యోగం.

4) నిరక్షరాస్యత

5) వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదకత

6) మద్యం దుర అలవాట్లు.


7) అప్పులు(అధిక వడ్డీకి)

మన దేశంలో మన రాష్ట్రంలో పేదరికాన్ని తగ్గించడానికి ఎన్నో రకాల ప్రణాళికలు వేశాం. రకరకాల పథకాలను అమలు చేశాం. కాని అనుకున్న రీతిలో పేదరికాన్ని తగ్గించలేక పోయాయి. దీనికి గల కారణాలు ఏమిటన్నది పరిశీలిస్తే ఒక ముఖ్య విషయం వెల్లడి అయినది.

"పేదరిక నిర్మూలన కొరకు రూపొందించబడిన ప్రణాళికలలో నిరుపేదలను భాగస్వాములుగా గుర్తించకుండా భాధితులుగా మాత్రమే గుర్తించినందున ప్రగతి సాధ్యం కాలేదు." గత అనుభావాలను విశ్లేసిస్తే మనకు ఈ క్రింది సత్యాలు గోచరిస్తాయి.

- పేదవారిలో కావలిసిన శక్తి సామార్థ్యాలు నైపుణ్యాలు ఉన్నాయి.
- పేదవారికి సంఘాలు లేకపోవడం.
- సమాచారం అందకపోవడం.
- అధికారంలో భాగస్వామ్యం లేకపోవడం.
- పెట్టుబడి అందుబాటులో లేకపోవడం.
- అవకాశాలు అందుకోలేకపోవడం. అన్నవి వారి అభివృద్ధికి ఆటంకాలుగా ఉన్నవి కాబట్టి.
- పేదవారిని సంఘాలుగా ఏర్పర్చడం ద్వారా వారికి గుర్తింపు కలుగజేయడం.
- వారిలోని శక్తి సామార్థ్యాలను, నైపుణ్యతలను వెలికి తీసి సాన బెట్టేందుకు అనువైన వాతావరణం కల్పించడం.
- వారికి కావల్సిన పెట్టుబడిని అందుబాటులోకి తేవడం.
- వారి చుట్టూ ఉన్న అవకాశాల గురించి వారికి తెలియజేయడం.
- పేదలకు అనుకూలమైన చట్టాలు విధానాలు రూపొందించడం అని వివిధ మార్గాల ద్వారా పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుంది. ఈ నేపద్యంలో పేదవారు బాగుపడటానికి అనువైన వాతావరణాన్ని కల్పించడానికి ఈ ప్రాజెక్టును ప్రవేశ పెట్టింది.

Scanned by CamScanner



## ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు నిర్వహిస్తున్న కార్యక్రమాలు

1) గ్రామాలలో అసంఘటితంగా ఉన్న 10 నుండి 15 మంది పేద మహిళలనందరిని స్వయం సహాయక సంఘం (ఎస్.హెచ్.జి.)లుగా గ్రూపులు చేయడం జరిగింది. స్వయం సహాయ బృందాల ఉద్యమం ద్వారా పొదుపును మహిళలో ఒక ప్రజా ఉద్యమంగా చేపట్టడం జరిగింది.

2) స్వయం సహాయక బృందాలు కేవలం పొదుపు చేయడమే కాకుండా అందుబాటులో ఉన్న సంఘాల కార్పస్ నిధి నుండి చిన్న చిన్న రుణాలుగా తీసుకుంటున్నాయి.

3) స్వయం సహాయక బృందాలకు బ్యాంకులు వారి అవసరాలు, ఉపాధి మార్గాలకు రుణాలు మంజూరు చేస్తున్నాయి. దీనికి గాను ప్రభుత్వం వడ్డీ లేని రుణాలుగా మారుస్తున్నాయి.

4) సెర్ఫ్ సంస్థ సామాజిక పెట్టుబడి నిధిని(సి.ఐ.ఎఫ్) ఏర్పరచి దాని ద్వారా మండల సమాఖ్యలకు గ్రామ సంఘాలకు రుణాలు అందిస్తున్నది.

5) గ్రామీణ ప్రాంత ప్రజలు రైతులు, మహిళలు విభిన్న కారణాలతో మరణించడం కారణంగా వారి కుటుంబాలకు ఆర్థిక సహకారాన్ని అందించే ఉద్దేశ్యంతో అనేక రకాల ఇన్సూరెన్సులను ప్రభుత్వం అతి తక్కువ ప్రీమియంతో స్వీకరించి చనిపోయిన వారికి ఇన్సూరెన్సు కింద 10,000, 30,000, 50,000, లక్ష వరకు వారికి అందేలా చూస్తుంది. ఉదా: జనశ్రీ యోజన, అమ్ ఆద్మీ భీమా, సావలంబన, అభయ హస్తం.

6) గ్రామీణ పేద మహిళలు మైక్రో ఫైనాన్స్‌ల అధిక వడ్డీల నుండి తప్పించడానికి సెర్ఫ్ సంస్థనే మండల సమాఖ్యల భాగస్వామ్యంతో స్త్రీ నిధి బ్యాంకును ఏర్పాటు చేసి పేదలకు సకాలంలో సరైనా రుణ సౌకర్యం అందిస్తూ రుణాల పంపిణీలో ఒక విశిష్ఠ స్థానాన్ని సంపాదించుకుంది.

7) గ్రామీణ ప్రాంతాలలోని పౌష్టిక ఆహార లోపంతో ఉన్న గర్భిణీలకు పౌష్టిక ఆహారాన్ని అందించడం కోసం గ్రామాలలో న్యూట్రిషన్ అండ్ హెల్త్ సెంటర్స్ ఏర్పాటు చేశారు.

8) జీవనోపాధుల కింద వ్యవసాయ భూమి అభివృద్ధికి రుణాలు ఇస్తున్నారు.

9) గ్రామీణ స్థాయిలో వికలాంగుల సమగ్రాభివృద్ధికి వారిని కూడా స్వయం సహాయక సంఘాలుగా ఏర్పర్చి వారందరిని కలిపి మండల వికలాంగుల సమాఖ్యలను ఏర్పాటు చేసి వారికి అన్ని విధాల ఆర్థిక తోడ్పాటును అందిస్తున్నారు.

Scanned by CamScanner

10) గ్రామీణ మహిళల సమస్యలు, వివాదాల పరిష్కారం కొరకు "సోషల్ యాక్షన్ కమిటీ" లను ఏర్పాటు చేశారు. మరియు ఉచిత కుటుంబ సలహా కేంద్రాలను కూడా ఏర్పాటు చేశారు.

11) గ్రామీణ నిరుద్యోగుల నిర్మూలనకు వివిధ రకాల శిక్షణలను అందిస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వారి కోసం నిరంతరం ఉద్యోగ మేళాలు "యువజన శిక్షణ కేంద్రాలు" ప్రారంభించారు.

12) గ్రామాలలో పాల ప్రగతి కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా పాల డైరీలను ఏర్పాటు చేస్తూ గోపాల మిత్ర పథకం ద్వారా గేదెలు, ఆవులు మొదలైనవి ఇప్పిస్తున్నారు.

13) గ్రామీణ ప్రాంతాలలో పండించే పంటకు సరైనా గిట్టుబాటు ధర రావడానికి స్వయం సహాయక సంఘాలే కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్నారు.

14) స్వయం సహాయక సంఘ సభ్యుల పిల్లల ఉన్నత చదువుల కొరకు స్కాలర్ షిప్‌లు అందిస్తున్నారు.

15) రైతులకు అధిక పెట్టుబడితో కూడిన రసాయనిక ఎరువులు వాడకుండా సేంద్రీయ ఎరువుల పై అవగాహన కల్పిస్తూ మరియు శిక్షణ కార్యక్రమాలు కూడా అందిస్తున్నారు.

16) గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్య పరిరక్షణకు మరుగు దొడ్ల నిర్మాణంకు రుణాలు ఇచ్చి మరుగు దొడ్లు కట్టించి మలమూత్ర విసర్జ రహిత గ్రామాలుగా మారుస్తున్నారు.



## సెర్ఫ్ ద్వారా ఈ కార్యక్రమాలు చేపట్టిన తర్వాత వచ్చిన మార్పులు

1) గ్రామీణ మహిళలు పొదుపు అలవాటుతో వడ్డీ వ్యాపారస్థుల చెర నుండి విముక్తులయ్యారు.
2) మహిళలు స్వతంత్ర్యంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకునే స్థాయి వచ్చింది.
3) బ్యాంకుల ద్వారా ఆర్థిక తోడ్పాటుతో చిన్నచిన్న స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకుంటున్నారు.
4) అనవసరమైన ఖర్చులు తగ్గించి ఆదాయాలు పెంపొందించే కార్యక్రమాలలో నిమగ్నం అవుతున్నారు.
5) గ్రామీణ పేదవారు వారి పిల్లలను చదివించాలనే ఆలోచనతో చదివిస్తున్నారు.
6) సాంప్రదాయ వ్యవసాయ విధానాలకు స్వస్తి చెప్పి ఆధునిక వ్యవసాయ పద్ధతును అనురిస్తున్నారు.
7) గ్రామాలలో మహిళల చైతన్యం ద్వారా మలమూత్ర విసర్జన రహిత గ్రామాలుగా మార్చుకుంటున్నారు.
8) కుటుంబ కలహాలకు పోలీస్‌స్టేషన్‌లకు వెల్లకుండా కుటుంబ సలహా కేంద్రాల ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటున్నారు.
9) గ్రామీణ మహిళలు ఆరోగ్యంపై అవగాహన పెంచుకొని వ్యాధుల నుండి రక్షించుకుంటున్నారు.
10) ఆర్థిక సావలంబన సాధించే దిశగా ముందుకు వెళ్తున్నారు.
11) బాల్య వివాహాలు జరుగకుండా నిరోధిస్తున్నారు.
12) బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిస్తున్నారు.

Scanned by CamScanner

**నలహాలు:**

1) భూమి లేని నిరుపేద గ్రామీణులకు వ్యవసాయ భూమిని పంపిణీ చేయాలి.

2) వ్యవసాయానికి సంబంధించిన విత్తనాలు, ఎరువులు సకాలంలో వారికి అందించే విధంగా ప్రయత్నించాలి.

3) ప్రతీ మండలంలో స్వయం సహాయక సంఘాలచే ప్రత్యేకంగా మహిళ బ్యాంకులను ఏర్పాటు చేయాలి.

4) మహిళల అక్షరాస్యతను పెంపొందించి వారికి రాజకీయంగా అవకాశం కల్పించి ఎదగనివ్వాలి.

5) నిరంతరం శిక్షణ ఉపాధి అవకాశాలను పెంపొందించాలి.

6) జనాభాను నియంత్రించాలి.

**ముగింపు:**

గ్రామీణ పేదరికాన్ని నిర్మూలించడానికి ప్రపంచ బ్యాంకు సహకారంతో **2000** సం॥రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించబడిన సంస్థే గ్రామీణ పేదరిక నిర్మూలణ సంస్థ(సెర్ఫ్) ఈ సంస్థ ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు ఈ **17** సం॥రాల కాలంలో పేదరికాన్ని నిర్మూలించడానికి గ్రామీణ పేద మహిళలను స్వయం సహాయక సంఘాలుగా, గ్రామ సంఘాలుగా, మండల సమాఖ్యలుగా, జిల్లా సమాఖ్యలుగా ఏర్పర్చి వారికి కావలసిన అన్ని రకాల నైపుణ్యతలను శిక్షలను అందిస్తూ వారికి బ్యాంకుల ద్వారా ఆర్థిక సహకారం అందింస్తూ వారి సమగ్ర అభివృద్ధికి పేదరిక నిర్మూలణకు ఇతోధికంగా పాటుపడుచున్నది. ఈ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాల వల్ల పేదరిక సమస్య చాలా వరకు తగ్గుతున్నది. పేద వారిలో చైతన్యం పెరిగి తద్వారా పాలనలో, అభివృద్ధిలో నిరంతరం భాగస్వామ్యం అవుచున్నారు. కావున పేదరిక నిర్మూలనలో ఈ సంస్థ చేస్తున్న కృషి అద్వితీయం కావున ఈ సంస్థను మరింత సమర్ధవంతంగా నిర్వహించగల్గుతూ మరెన్నో నూతన కార్యక్రమాలతో ముందుకు పోగల్గితే పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుందని ఆశిస్తున్నాం.

IQAC Co-ordinator
Government Degree College
Bellampalli, Dist. Mancherial-504 251

PRINCIPAL
Govt. Degree College
Bellampalli-504 251,
Dist. Mancherial (T.S.)

Scanned by CamScanner